# కైకాలకు సినీ రత్న పురస్కారం..!

Updated : December 21, 2015 11:39 IST



తెలుగు ఇండస్ట్రీలో ఎన్టీఆర్, ఏఎన్ఆర్ ల సమకాలికుడిగా నటించి ప్రతినాయకుడిగా మెప్పించిన నటుడు కైకాల సత్యనారాయణ. గత 40 సంవత్సరాలుగా తెలుగు సినిమాకి సేవ చేస్తున్న ఆయన ఇప్పటిదాకా 777 సినిమాల్లో నటించాడు. ఒక నటుడిగా ఆయన పౌరాణిక, సాంఘిక, చారిత్రక, జానపద పాత్రలు చేసాడు. హాస్య, ప్రతినాయక, నాయక, భూమికలెన్నిటినో పోషించాడు. తాను పోషించిన వైవిధ్యమైన పాత్రలకు గుర్తుగా ఆయన నవరస నటనా సార్వభౌమ అనే బిరుదు పొందాడు.

సత్యనారాయణ సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా అద్భుతమైన నటన కనబరిచాడరు..యమలీలలో యముడిగా, ఘటోత్కజుడు చిత్రంలో ఘటోత్కజుడిగా నటించి మెప్పించారు. తాజాగా 'అక్కినేని ఫౌండేషన్'ప్రముఖు సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణకు సినీ రత్న పురస్కారాన్ని అందజేసింది.

## ఘటోత్కజుడు చిత్రంలో సత్యనారాయణ



అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అంతర్జాతీయ పురస్కారాల వేడుక హైదరాబాద్ ఫిల్మ్ నగర్ లో ఘణంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అక్కినేని కుమార్తె నాగ సుశీల, మనవళ్లు సుమంత్, సుశాంత్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అలనాటి అందాల తార జమునకు అక్కినేని కుటుంబ సభ్యులతో కలిసి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ పురస్కారాన్ని అందజేశారు.